REGD. NO. M. 3152

3-7-53 శుక్రవారం

ESTD: 1930

# జమీన్ రైతు

THE ZAMIN RYOT, NELLORE.

2 అణాలు

| సంపుటి 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 27 |
|---|---|---|

## నెల్లూరుకు 18 అసెంబ్లీ స్థానాలు

### ఆంధ్రదేశానికి 196 సీట్ల నిర్ణయం

ఆంధ్ర శాసనసభ్యుల సంఖ్యను 140 నుండి 196 కు డిలిమిటేషన్ కమిటి పెంచారట. మొదట ఎలక్షన్ కమిషను ఆంధ్రపార్లమెంటు సభ్యులసంఖ్యను 28 గా నిర్ణయించి, ఆంధ్ర శాసనసభ్యుల సంఖ్యను దానికి అయిదింతలుగా పెంచి 140 చేసారు. ఆంధ్రదేశంలో ఆందోళన ఫలితంగా ఆంధ్ర శాసనసభ్యుల సంఖ్యను 196 గా నిర్ణయించారు. ఈ దామాషాను నెల్లూరుజిల్లాకు 18 అసెంబ్లీ స్థానాలు లభిస్తాయట!

# రాయలసీమలో రాజకీయనాయకుల సందడి!

## ఛాన్సుగా చేజిక్కిన నాయకత్వాన్ని సుస్థిరం జేసుకొనుటకు శ్రీ సంజీవరెడ్డి;

### తమపార్టీ ధోరణిని నచ్చజెప్పుకొనుటకు శ్రీ నాగిరెడ్డి.

**ఆంధ్ర రాజకీయాలు**

★

[మా రాజకీయపరిశీలకుడు]

కర్నూలు ఆంధ్రరాజధానిగా నిర్ణయించబడ్డ తర్వాత, రాజకీయపార్టీల నాయకులు తరచుగా, రాయలసీమలో తిరుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిగారు, కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ నాగిరెడ్డిగారు ఒకరివెంట ఒకరుగా మరొకరు అంచెల మీద రాయలసీమను చుట్టుతున్నారు. సోషలిస్టుపార్టీ శ్రీ రాజా, లోక్ పార్టీ శ్రీ తిమ్మారెడ్డి, ప్రజాపార్టీ శ్రీ ఆదినారాయణరెడ్డిగార్లు కూడా రాయలసీమ కలయదిరిగారు.

❋

ఈ నాయకులు సంచరించుటలో వారివారికి ప్రత్యేక ప్రత్యేక కారణాలున్నాయి. ప్రజాస్వామ్యపార్టీల నాయకులు, తమ నిర్ణయానికి రాయలసీమ ప్రజల అభినందనలను స్వీకరించుటకుపోతే, కమ్యూనిస్టునాయకుడు శ్రీ నాగిరెడ్డి ఎప్పుడైనా రాయలసీమప్రజల వ్యతిరేకతను ఎదుర్కోవాలి, దాన్ని యిప్పుడే ఎదుర్కొందామని సంచరించినట్టుంది.

❋

అయితే ప్రజాస్వామ్యపార్టీ నాయకులలో కూడా కాంగ్రెస్ నాయకుడు శ్రీ సంజీవరెడ్డిగారి పర్యటనకు ప్రత్యేకకారణ మొకటుండని రాజకీయజ్ఞుల భావన.

ఇంత శీఘ్రకాలంలో ఇంత వున్నతస్థితికి రావడానికి పాత పట్టాభి, కొత్తమంత్రివర్గపక్షానికి, రంగా ప్రకాశం వర్గానికి మధ్యవున్న విభేదాలవల్ల వుత్పన్నమైన అవకాశమే కారణం. తమంటే సేవలో, సమర్థతలో, వయస్సులో సంజీవరెడ్డిగారికంటే గొప్పవారు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులలో లేకపోలేదు. నేను ముందుచెప్పినట్టు అది అవకాశాల ప్రాబల్యముమాత్రమే.

కావలిస్తే మొన్నటి పార్టీ నాయకత్వపు ఎన్నిక తీసుకోండి. ఎవ్వరికైనా పూర్తి నమ్మకముండినదా సంజీవరెడ్డిగారు నాయకుడౌతారని? చివరి నిముషంవరకు శంకరరెడ్డిగారు వల్లూరు పోటీనుండి తప్పుకున్నారని తెలిసినంత వరకు - సంజీవరెడ్డిగారికే నమ్మకంలేదుగదా! బలంలేకుండా ఏకగ్రీవంగా నాయకుడుగా ఎన్నుకోబడ్డాడంటే ఆయన కీర్తి, ఆయన నడవడి ఎంత ఎక్కువవుతుందో చూడండి. అదే వారిలోని ప్రతిభ! బొంబాయినుండి వెలువడే 'బ్లిట్జ్' పత్రిక సంజీవరెడ్డిగారిని కింగ్ మేకర్ అన్నదిగాని, అది సరిగాదు. ఆయన కింగ్ అవుతాడుగాని, మేకర్ కాలేడు. యిది యదార్థం.

తనమీద విశ్వాసం ప్రకటించమని కోరడం జరిగింది. అప్పట్లో విశ్వాసం ఎందుకో సంజీవరెడ్డిగారికే తెలియాలి. విశ్వాసం ప్రస్తావన లచ్చన్నగారితో సంజీవరెడ్డిగారు చేసిన ప్రథమ ఆయన అది అర్థంచేసినదని వ్యతిరేకించాడట. కాని సంజీవరెడ్డిగారికి తెలుసు. పార్టీలో అడుగుపెట్టిన క్షణంలోనే మూకగా వ్యతిరేకిస్తే లోక్ పార్టీ అన్ పాపులర్ అవుతుందని, అందువల్ల వారు వ్యతిరేకించరని, వారి ఆలోచనకే విజయం కలిగింది. లోక్ పార్టీ శంకరరెడ్డి ప్రభృతులుకూడా యిష్టంలేకపోయినా పూరుకుండాలగా! అదే శ్రీ సంజీవరెడ్డి, వారి వర్గంయొక్క రాజకీయ దురంధరత్వం!

ఈ విధంగావచ్చిన పార్టీనాయకత్వాన్ని సుస్థిరపరచుకొనుటకు, రాయలసీమలో తనకు వ్యతిరేకంగావున్న శాసనసభ్యులనుకూడగట్టుకొనుటకు, శ్రీ సంజీవరెడ్డిగారు రాయలసీమలో సంచారం చేసి వుంటారని రాజకీయపరిశీలకుల భావన.

అట్లాకే కమ్యూనిస్టుపార్టీనాయకుడు శ్రీ నాగిరెడ్డి గారు రాయలసీమకు వ్యతిరేకంగా తమ పార్టీ అనుసరించినధోరణిని ఆ ప్రజలకువివరించుటకు పర్యటించాడు. కర్నూలుకు లేకపోతే, ఆయన పార్టీధోరణిలో మార్పువచ్చింది. ఎట్లయితేనేం కర్నూలునిర్ణయాన్ని బలపరచుటకు తమపార్టీ నిశ్చయించుకొన్నదని నాగిరెడ్డిగారు ప్రకటించడం చూడాలపాం.

మదరాసుకీ లేకుండా కమ్యూనిస్టులు ఏకగ్రీవం చేశారు. ఇటు ప్రజల సానుభూతి

[illegible] ఆఖరుపేజీలో

**కమ్యూనిస్టులు**

## పులివేషం వేయమంటే వేస్తారు, లేదా ఎలుగుబంటు వేషమైనా సరే!

అనంతపురంలో ఒక బహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ నీలం సంజీవరెడ్డిగారు భారత కమ్యూనిస్టుల రష్యా దాసత్వాన్ని గూర్చి రెండుమాటలు చెప్పారు. వాటిని దిగువ యిస్తున్నాము.

"...కమ్యూనిస్టులు రష్యాకుదాసులు. వారికిమానసపుత్రులు. వారుచెప్పితే వీరు కాననంటారు. ఇటీవల డాక్టర్లను అరెస్టు చేశారు. దేశద్రోహమన్నారు. వీరూ ద్రోహమన్నారు. వారు మరలా కాదన్నారు. ఎవరినోపట్టుకున్నారు వీరు సరేనన్నారు. వారు చెప్పినదానికితలవూపడమే వీరిపని. వీరికి అది తెలియదు, ఇది తెలియదు. పులివేషం వేయమంటే వేస్తారు, లేక ఎలుగొడ్డువేషంవేయమంటే అదేవేస్తారు"

# కమ్యూనిస్టుల కర్నూలు వ్యతిరేక ధోరణిలో మార్పు

అసలు సంజీవరెడ్డిగారిది మొదటినుండి కూడా అదృష్టజాతకం. రాజకీయాలలో ఇంత సులభంగా వున్నత పదవులకు రావడం చాల అరుదుగా చూస్తుంటాం. ఆంధ్రరాజకీయాలలోని ముఠాతత్వాలే సంజీవరెడ్డిగారి వున్నతికి కారణమంటే సరిపోతుంది. సంజీవరెడ్డిగారి రాజకీయజీవితంఎత్తుకోవడంతోటే ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సంయుక్త కార్యదర్శి పదవితో ప్రారంభమైంది. అనతికాలంలో అధ్యక్షుడయ్యాడు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా ఎన్నుకోబడ్డాడు. రేపాడు ఆయన కాంగ్రెస్ అగ్రనాయకుడు. ఇంతటా ఆయన

సంజీవరెడ్డిగారు పార్టీ నాయకుడగుటకు ముందు పెద్ద ప్రయత్నమే జరిగింది. కృషికార్ లోక్ పార్టీవారు నాయకుని ఎన్నిక ముందే కాంగ్రెసు పార్టీలో సభ్యులుగా చేరివుంటే, సంజీవరెడ్డిగారికి అవకాశం వుండదు! అందువల్ల వారు చేరే పరిస్థితులు కల్గకుండ చేశారు. లోక్ పార్టీ రాజకీయ పరిపక్వతలేమికి, సంజీవరెడ్డివర్గంవారి రాజకీయ ప్రతిభకు తార్కాణమే ఇది.

తమకు బలంలేదని తెలిసే, శ్రీ సంజీవరెడ్డిగారు లోక్ పార్టీవారు కాంగ్రెసుపార్టీలో చేసిన తీ

## వివాహమహోత్సవములకు కావలసిన వివిధ రకముల విలువైన వస్త్రములు మా వద్ద రెడీగా యున్నవి

బెంగుళూరు - బెనారస్ - ఆరణి - కాంజీవరం - పట్టుచీరెలు — వరయూరు - మధుర కోయంబత్తూరు - వెంకటగిరి నూలుచీరెలు — క్రేప్ - జార్జెటు - వినూసిల్కు చీరెలు, రకరకాల వాయిల్సు - పలురకాల జాకెట్టు గుడ్డలు సరసముగా విక్రయించుచున్నాము

ఇంకా

మిల్లుచీరెలు - దోవతులు - వాయిల్సు - గ్లాస్కో రకములు - షర్టింగులు - కోటింగులు మొదలగు అన్నిరకముల వస్త్రములు తక్కువధరలకు మావద్ద లభించగలవని తెలుపుటకు సంతసించుచున్నాము.

— ఒకసారి దయచేయండి —

**రాయపరపు శంకరయ్య అండ్ సన్సు,**

ట్రంకురోడ్డు — నెల్లూరు.

# అనతికాలంలో తారాపథాన్నందుకొన్న నటి శ్రీమతి సావిత్రి



సినిమా నటేగాదు,
ప్రఖ్యాత నర్తకి గూడా!

ఆమె నవ్వింది.

"ఒకానొక నేను డాన్సు-మాస్టర్ కాకూడదనుకున్నానని వ్రాశారు. నిజానికి అంత చదువు నేను చదువుకోలేదు. నాట్యం నేర్చుకున్నాను. అయినా ఆనాడు నాట్యమండలివారి కార్యకలాపాల్లో పాల్గొంటూండేదాన్ని" అంది సావిత్రి.

ఆమె చాలాకాలం బెజవాడలో ఉంది. మద్రాసులో ఉంటూ కృష్ణా జిల్లాలో కూడా నాట్యప్రదర్శనం ఇచ్చినవిషయం 'జమీన్ రైతు' పాఠకులకు తెలుసు. ఆతరువాత ఆమెకు 'సంసారం'లో అవకాశం వచ్చి, దురదృష్టవశాత్తూ అవకాశంగాన్ని కలిగించింది. 'రూపవతి'లో ఆమె నాట్యం, ప్రేక్షకుల్ని ఆకర్షించింది. అనంతరం, ఆమె నటించిన 'శాంతి' చిత్రం విడుదలై మంచి సంచలనాన్ని కలిగించింది. తెలుగు తెరకి ఒక నూతన తార ఉదయించిందని, అనేకపత్రికాప్రపంచం అనందించారు. ఆతరువాత విడుదలైన 'పెళ్లి చేసి చూడు', 'సంక్రాంతి' 'పల్లెటూరు', 'బ్రతుకు తెరువు' చిత్రాలు ఆమెను చిత్రజగత్తులో నటిగా స్థిరపరిచాయి. ప్రేక్షకుల అభిమాని అంటుపోయిందామె.

సావిత్రి నేడు ఫిలింపరిశ్రమలో పెద్ద తారగా పరిగణించబడుతూంది. వయస్సులో చిన్న అయినా, ఆమె జి. వరలక్ష్మి, అంజలి దేవిల స్థాయికి అందుకుంటూంది. ప్రఖ్యాతి వహించిన ఉత్తమ చిత్ర నిర్మాణ సంస్థలు నిర్మిస్తున్న చాలాచిత్రాలలో ఈమె నటిస్తోంది. ఇదిగాక వాహినీ, వినోద, జంపన అండ్ నందీ ప్రొడక్షన్స్, ప్రసాద్ ఆర్ట్‌ప్రొడక్షన్స్ చిత్రాల్లోకూడా ప్రముఖపాత్రల్ని ధరిస్తోంది.

సావిత్రి ఎందుకింత ప్రఖ్యాతికి రాగలిగిందీ అని ఆలోచిస్తే — వినయ విధేయతలు, పట్టుదల, కార్యదీక్ష మొదలైనవి ఆమెలో ఉండడం వల్లేనని సులభంగా మనకు బోధపడుతుంది. ఆమె విరామంలేకుండా శ్రమించడంవల్ల ఈ మధ్య మనిషి కొంచెం బరువు పెరిగింది. ఐతే మళ్లీ శ్రద్ధగా నాట్యకృషిచేయడం నిత్యం ప్రారంభిస్తే సావిత్రికి చక్కని శారీరకశిల్పం ఏర్పడవచ్చు.

ఆమెకు సినిమాలు చూసేందుకన్నా విశ్రాంతి వుండదు. ఆఖరుకు ఒక్కపుస్తకం చదివేందుకైనా తీరికలేదు. రోజుకు పదహారు గంటలు షూటింగులలోనే ఆమె కాలం గడుస్తుంది.

ముఖమంతా వికసించేట్టు నవ్వుతుంది. చిన్న చిన్న సొట్టలుపడి, అనిర్వచనీయమైన శోభను తెస్తాయి ముఖానికి. ఆమె నున్నని చెక్కిళ్లమీద సూర్యకాంతి మిలమిలా మెరుస్తుంది. సావిత్రి ఈరోజున దాక్షిణాత్యుల ఆదరాభిమానాల్ని పొందడానికి కారణం — ఆమె ముఖంలోని రూపసంపదే. మెరిసే కళ్లామెవి!

దేవదాసులో పార్వతి పాత్రకు — సావిత్రి తగునా తగదా అని, మద్రాసులో సినీ అభిజ్ఞవర్గాలమధ్య తర్కం బయలుదేరింది. ఆమధ్య 'పెళ్లిచేసిచూడు'లో, ఆమె గంభీరముద్రలాల్ని కనబరచిన సన్నివేశాలు హృదయాన్ని కలచివేశాయి. పార్వతిగా సావిత్రి ఎంతవరకూ కృతకృత్యురాలైందీ — మనం త్వరలోనే చూడవచ్చు.

ప్రేక్షకులదృష్టి నాకర్షించేందుకూ, ఒక

## సావిత్రితో 'మల్లార్' ఇంటర్వ్యూ

చిత్రంలో గణనకు వచ్చేందుకూ, తార ఎంత సామర్థ్యంగలదైనా, ఆమె ధరించిన పాత్రకు కూడా ఒక ప్రాముఖ్యత వుండాలి. సావిత్రి 'శాంతి' చిత్రం విడుదల అయేవరకూ, అందుకే అడుగున పడివుంది.

"చిత్రపరిశ్రమలో సావిత్రి ఈ ప్రాముఖ్యతతో ఎంతకాలం రాణించగలదూ?" అనే ప్రశ్నకూడా ఈరోజున చాలామందిని బాధిస్తోంది. నటికి ఈ పరిశ్రమలో స్థానంవుండని జి. వరలక్ష్మి, అంజలి, కన్నాంబ భానుమతి

విజయా వారి లావపడచిత్రం "చంద్రహారం"లో సావిత్రి — "చందల" పాత్రని పోషిస్తోంది. మళ్లీ తెలుగు తమిళ ప్రేక్షకులను విస్మయాలకు చేసి కన్నులకండుగ చేసే నేవం అది.

సావిత్రి తన ప్రఖ్యాతికి తానే కారణం అనుకొని మిడిసిపడే మనిషి కాదు. తన ఖ్యాతికి ఈ పరిశ్రమలోని ప్రాముఖులు, దర్శకులు, నిర్మాతలు కోపాడం ఇచ్చారని నమ్ముతుంది. ప్రేక్షకుల మెప్పునందే దృష్టితో, ఆవే పరమావధిగా, ఆమె తన బాధ్యతలను నిర్వర్తిస్తూంటుంది. షూటింగులకు నిముషం ఆలస్యం కాకుండా హాజరవడం; సెట్ప్రమీద క్రమశిక్షణతో సంచరించడం; ఉత్సాహంతో పని



ఏదో వేషానికి మేకప్ అవుతోంది!

పెండ్లైనవారు మనకు నిరూపిస్తున్నారు. అలాగే సావిత్రికూడా, చిరకాలం తెలుగు తమిళ ప్రేక్షకుల ఆదరాభిమానాలను పొందగలుగుతూనే వుంటుంది. ఆమె తనకిచ్చిన పాత్రను సాధ్యమైనంతవరకూ అవగాహన చేసుకొని, తదనుగుణంగానే నటిస్తుంది. అందుకే సావిత్రి ఈనాడు ఇన్ని చిత్రాలలో నటించడానికి ముఖ్యకారణం. "మరుపైన గ్రహింపు" వున్న ఈతార వృద్ధిలోకి రాకుండా ఎలావుంటుంది చెప్పండి?

సావిత్రి పెద్ద ఆపేక్షలున్న మనిషి కాదు. చమత్కారంగా మాట్లాడడం కాని, దర్పాంతకత్వం కాని ఆమెకి చేతకాదు. ఆమెను నూగారవుడి అభిమానించినంతగా, ఆమెను మారిమనం మెచ్చుకోలేం.

చేసి తనకిచ్చిని పాత్రను పోషించడం — తన విధిగా ఎంచుకొంటుందామె.

ఇంతవరకూ ఏ నిర్మాతనీ, సావిత్రి అవస్థ పెట్టి ఎరగదు. ఇంత శ్రమపడుతూ రోజుకు రెండు షిఫ్టులు పనిచేయడం ఏమిటమ్మా అని ఎవరన్నా అడిగితే, మునిమునివవ్వులు నవ్వుతూనా గురించి ఎవరు కష్టపడ్డా నేను భరించాలి కదా అని సమాధానం చెప్పేటువంటి స్వభావం ఆమెది.

సావిత్రి కిలాకిలా నవ్వుతూ, ఆ యింట్లో చంగు చంగున తిరుగుతూంటే, పుష్పాలు పెళ్లుపై పొయుతున్నట్లు, ఆమె కోయిలై, ఆ యిల్లే వైకుంఠమై వెలుగొందుతున్నట్లూతోస్తుంది! ఎవరికైనా సరే!

సావిత్రి — వర్షాకి సాంప్రదాయాన్ని

పాశ్చాత్య సమాజానికి తీరంపొయ్యగలది నటిసావిత్రి ఉత్సాహం ధరిపత్తుని పెంపొందించుకొంటూ. ఈ పరిశ్రమలో తనస్థానానికి మంచి పునాదిని వేసుకొని నిలదొక్కుకుంటుందంటే — అతిశయోక్తి కాదు.

ఇది అతిశయోక్తి, కాదో — కాలమే నిర్ణయిస్తుందిగా!

సావిత్రికి ఇష్టమైన పాత్రలంటే ఎంతో యిష్టం.

☘

కోట సుబ్రహ్మణ్యశాస్త్రి గారిదగ్గర భరతనాట్యమూ, బి. వి. నరసింహారావు గారిదగ్గర ఓరియంటల్ నాట్యమూ నేర్చుకొని — నటరాజ నాట్యమండలిని స్థాపించి, ఆంధ్రదేశంలోని ప్రధాననగరాల్లో తనబృందంతో ప్రదర్శనలిచ్చింది.

☘

సావిత్రి పాడుతుంది. కర్ణాటక సంగీతాన్ని కూడా నేర్చుకుంది. బెజవాడ రేడియో కేంద్రంలో సావిత్రి 'కీతావళి' నిర్వహించడం శ్రోతలు మరిచి ఉండరు.

☘

ఈమెకు గజ్జపుష్పాలే, ఇత్తడిరంగు తెలుసు. "ప్రతిజ్ఞ"లో చూడండి.

☘

తెలుగు, అరవం, హిందీ భాషలు సావిత్రి బాగావచ్చు. కొంచెం కొంచెం ఇంగ్లీషుకూడా.

☘

సావిత్రి ఇంట్లో ఒక అందమైన పిల్లివుంది. తెల్లగా ముద్దుగా చక్కగా ఉండే అదిల్లి "శోభా" సిద్ధంకి కేవ్స్తం పెంచుకు.

☘

తెలుగు చిత్రపరిశ్రమకి - తన నటనాకృషిని అంకితం చెయ్యడమే సావిత్రి జీవితాశయం.

అడ్రసు మార్పు
* * *
దీ న్యూ ఇండియా
అష్యూరెన్సుకంపెనీ
లిమిటెడ్, నెల్లూరు.
మా ఆఫీసు సుబేదారుపేట రోడ్డునుంచి,
నెం 17/62 ట్రంకు రోడ్డుకు
(శ్రీ వెలుమొదలియారు పెద్ద ప్రక్కన)
జులై 1 వ తారీఖునుంచి మార్చబడినది.
మా కంపెని పట్టాదారులు, ఏజంట్లు గమనించ వలసినదిగా మా కోరిక.

